క్లుప్తంగా

పట్టణ ఎస్‌ఐగా కల్యాణ్‌కుమార్



గద్వాల క్రైం: పట్టణ ఎస్‌ఐగా కల్యాణ్‌కుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు.. ఎస్‌ఐ మాట్లాడారు.. సమస్యలపై వచ్చే బాధితులు నిర్భయంగా ఫిర్యాదులు చేయవచ్చన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటి వరకు నమోదైన పెండింగ్ కేసులపై విచారణ చేపడ్తామన్నారు. మత్తు పదార్థాలు, దొంగతనాలు, ప్రమాదాలు, సైబర్ నేరాలు, చీటింగ్ తదితర కేసుల విషయంలో ప్రత్యేక నిఘా ఉంచి కట్టడి చేస్తామన్నారు. ఇక్కడి ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌ను మహబూబ్‌నగర్ వీఆర్‌కు ఆటాచ్ చేసిన విషయం విధితమే.

పోలీస్ స్టేషన్‌కు కుర్చీలు అందజేత



అలంపూర్: పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌కు స్థానిక యువకులు ఏఎస్‌ఐ ఎండీ బాషకు ఆదివారం కుర్చీలను అందజేశారు. పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించే సిబ్బందితోపాటు వివిధ పనుల నిమిత్తం పోలీస్ స్టేషన్‌కు విచ్చేసే వారు సౌకర్యంగా కూర్చోవడానికి కుర్చీలను అందజేసినట్లు వివేకానంద యూత్ కార్యదర్శి సంజీవనాయుడు తెలిపారు. వీరితో పాటు యూత్ సభ్యులు ప్రశాంత్, శివ, కృష్ణ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

మేడికొండను మండలంగా మార్చండి



అయిజ: మండలంలోని మేడొకొండ గ్రామాన్ని మండలంగా మార్చాలని మేడికొండ గ్రామస్తులు కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బ్రహ్మకుమారి కార్యాలయంలో రాష్ట్ర ప్రణాళిక సంగం వైస్ చైర్మన్ చిన్నారెడ్డిని మేడికొండ గ్రామం యువకులు కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన చిన్నారెడ్డి ప్రజల డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు మేడికొండ ఈశ్వర్ తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



కేటీదొడ్డి: మూడు రోజుల క్రితం పురుగుల మందు సేవించి చికిత్స పొందుతూ మృతి చెందిన కుటుంబానికి ఆదివారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్‌కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలు తెలుసుకుని మాట్లాడారు. ఉమిత్యాలలోని ముగ్గురు యువకులు అమ్మాయి వెంట పడి పొలంవద్ద లైంగికంగా దాడిచేయడమే కాకుండా బెదిరింపుకు పాల్పడ్డారన్నారు. ఇందిర చెల్లెలు అడ్డుపడితే వారిని బెదరించారని ఆరోపిస్తున్నా నేపథ్యంలో పోలీసులు నిష్పక్షపాతికంగా విచారణ చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పరామర్శించిన వారిలో కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు శ్రీనివాస్, ప్రేమ్‌రాజ్, వన్నప్ప, రేణప్ప, బీమన్‌గౌడు, దస్తగిరి ఉన్నారు.

సభ్యత్వంతోనే బీజేపీకి మద్దతు

ఆత్మకూర్: బీజేపీ సభ్యత్వం తీసుకోని పార్టీని మరింత బలోపేతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు కనకరాజు, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అశ్విన్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు తమ్మలి విజయ్ అన్నారు. ఆదివారం ఖానాపూర్‌లో బీజేపీ నాయకులు సమావేశం నిర్వహించారు. గతం కంటే అధిక శాతం సభ్యత్వ నమోదుకు సీనియర్ నాయకులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, సూరి, తిరుపతి, మారుతి, వినోద్, శివశంకర్, తదితరులు ఉన్నారు.



నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం

- గ్రామాల్లో కనిపించని ఎరువుల తయారీ
- సేకరించిన చెత్త పెంటపాలు
- అలంకార ప్రాయంగా కంపోస్టు షెడ్లు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ



కేటీదొడ్డిలో నిరుపయోగంగా కంపోస్టు షెడ్డు

కేటీదొడ్డి: వర్మి కంపోస్టు షెడ్లు అలంకార ప్రాయంగా మారాయి. రసాయన ఎరువులు వద్దు సహజసిద్ధమైన ఎరువులతో సాగును ప్రోత్సహిద్దామంటున్న ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. ఫలితంగా పంచాయతీలకు వచ్చే ఆదాయం ఎలా ఉన్నా షెడ్లకోసం వెచ్చించిన నిధులు వృథా అయ్యాయని పలువురు పేర్కొంటున్నారు. చెత్తలేక, ఎరువుల తయారి కాక వర్మి కంపోస్టు షెడ్లు నిరుపయోగంగా మారాయి. గ్రామాల్లో సేకరించిన చెత్తతో సేంద్రియ ఎరువును తయారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకోసం లక్షల రూపాయలు వెచ్చించి ప్రతి పంచాయతీలో షెడ్లను నిర్మించింది. వాటిని వినియోగంలోకి తీసుకురావడంలో మండల అధికారుల పర్యవేక్షణ కొరవడిందని విమర్శలు వస్తున్నాయి.

ఒక్కో షెడ్డు నిర్మాణానికి రూ. 2 లక్షలు..

మండలంలోని 23 గ్రామ పంచాయతీలో ఒక్కొ షెడ్డుకు రూ. 2లక్షలు వెచ్చించి నిర్మించారు. పల్లెలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు గ్రామాల్లో సేకరించిన చెత్తతో సేంద్రియ ఎరువులను తయారి లక్ష్యంగా ఈ షెడ్లను ఏర్పాట్లు చేశారు. తడి, పోడి చెత్తను సేకరించి షెడ్లకు వచ్చిన తరువాత ప్లాస్టిక్ సీసాలతో పాటు ఇతర వస్తువులను వేరు చేయాల్సి ఉంటుంది. కానీ ఇది మండలంలో కొన్ని గ్రామాల్లో మాత్రమే ఈ ప్రక్రియ కొనసాగుతుంది. కూరగాయలు, ఇతర వ్యర్థాలతో సేంద్రియ ఎరువులకు ప్రాధాన్యం ఇవ్వాలి. దీనికి పంచాయతీ అధికారులు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది. సేంద్రియ ఎరువు తయారైన తర్వాత స్థానిక రైతులకు దీనిని విక్రయించి వచ్చిన నిధులు పంచాయతీ అవసరాలకు ఉపయోగించుకోవచ్చు. అయినా మండలంలో ఎరువుల తయారి చాలా గ్రామాల్లో కానరావడం లేదు.

పేరుకే తడి.. పోడి..

గ్రామ పంచాయతీల్లో తడి -పోడి చెత్త ఎక్కడా కనిపించడం లేదు. చెత్త సేకరణకు ప్రభుత్వం రూ. లక్షలు వెచ్చించి మరి పంచాయతీలకు ట్రాక్టర్లను సమకూర్చింది. పంచాయతీ సిబ్బంది చెత్తసేకరణ చేస్తున్న దానిని ఎక్కడో గుంతలో పోరబోసి చేతులు దులుపుకుంటున్నారు. ఇప్పటికైనా సేకరించిన చెత్తను ఎరువుల తయారికి వినియోగించాలని ప్రజలు పేర్కొంటున్నారు.

వినియోగంలోకి తీసుకొస్తాం..



మండలంలో చాలా గ్రామాల్లో వర్మి కంపోస్టు షెడ్లలో ఎరువుల తయారి కొనసాగుతుంది. కొన్ని గ్రామాల్లో చేపట్టడం లేదు. వాటిని పర్యవేక్షించి వినియోగంలోకి తీసుకొస్తాం. తడి-పోడి చెత్తను వేరుచేసి ఎరువుగా మార్చడం ద్వారా పంచాయతీలకు ఆదాయం వస్తుంది. ఈ ఎరువు రైతులు తన వ్యవసాయ పొలాల్లో వాడుకోవడంతో సారవంతమవుతాయి. అన్ని పంచాయతీ కార్యదర్శులతో సమావేశమై వినియోగంలోకి తీసుకొస్తాం.

- ఎంపీడీఓ, కృష్ణమోహన్, కేటీదొడ్డి

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం



కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న ఎమ్మెల్యే విజయుడు

అయిజ: బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. మండలంలోని ఎక్లాస్‌పురం గ్రామానికి చెందిన వీరభద్రప్ప (50) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదేవిధంగా అలంపూర్ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ దొడ్డెన్న బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంత్యక్రియలకు వివిధ పార్టీల, సంఘాల నాయకులు హాజరయ్యారు. తెలంగాణ ఉద్యమంలో వీరభద్రప్ప చురుకుగా పాల్గొన్నాడని గుర్తుచేసుకున్నారు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు.

సురవరం పేరు పెట్టడంపై హర్షం

గద్వాల అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం తెలుగు విశ్వవిద్యాలయానికి తెలంగాణ వైతాళికుడు, తొలికేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత సురవరం ప్రతాపరెడ్డి పేరును పెట్టడంపై జిల్లా సాహితి అధ్యక్షుడు అంబటి భానుప్రకాశ్, కార్యదర్శి అనిమోని మహేందర్ ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. వనపర్తి తొలిశాసన సభ్యుడు, కవి, రచయిత, భాషావేత్తగా తెలుగు సాహిత్యానికి సురవరం ప్రతాప రెడ్డి ఎనలేని సేవలు చేశారని, ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థికసాయం అందిస్తున్న ఆలయకమిటీ సభ్యులు

ఎర్రవల్లి: మండల కేంద్రంలోని శివాంజనేయ స్వామి ఆలయంలో వంటమనిషిగా పనిచేస్తున్న సంజన్న గుండె పోటుతో ఇటీవలె మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం లత్తిపురం గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం పదివేల నగదును బాధిత కుటుంబ సభ్యులకు అందించి మానవత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో ఆలయ పూజారి నర్సింహాస్వామి, మల్లేష్‌రెడ్డి, సత్యం, రాజు, వీరన్న, వేణు, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

గద్వాల అర్బన్: తిరుపతి తిరుమల వెంకటేశ్వర స్వామి ఎంతో ప్రసిద్ధి చెందిన లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోని భవిష్యత్‌లో ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు అల్లూరి ఫణి మోహన్‌రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విశ్వహిందూ పరిషత్ నాయకులు శ్రీకాంత్, ప్రబంధ్ ఉన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న వ్యాసరాయ మఠాధిపతి విద్యా మనోహర్ తీర్థస్వామివారు

ధరూరు: మండల పరిధిలోని పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని ఆదివారం రాత్రి వ్యాసరాయ మఠం పీఠాధిపతి విద్యా మనోహర్ తీర్థ స్వామి వారు దర్శించుకున్నారు. ఈ మేరకు.. ఆలయ ధర్మకర్త గిరిరావు, ఆలయ ప్రధాన అర్చకులు మధ్వాచార్యులు, కిష్టాచార్యులు పీఠాధిపతులకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పీఠాధిపతుల రాకను తెలుసుకున్న ఆయా ప్రాంతాల భక్తులు ఆలయం వద్దకు చేరుకుని విద్యా మనోహర్ తీర్థ స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు.

గేటుకు మరమ్మతు చేపట్టాలి



మల్దకల్: మండల కేంద్రంలోని పీహెచ్‌సీకి ఏర్పాటుచేసిన గేటు తుప్పుపట్టింది. దీంతో ప్రహరి పక్కన ఉన్న మరో దారి గుండా ప్రతి నిత్యం వైద్య సిబ్బంది, ఆస్పత్రికి వచ్చే రోగులు రాకపోకలను కొనసాగిస్తున్నారు. అలాగే ఆస్పత్రికి ప్రహరి పూర్తి స్థాయిలో లేకపోవడంతో ఆవరణలో గొర్రెలు, పశువులు సంచరిస్తూ రోగులు, వైద్య సిబ్బంది నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి గేటుకు మరమ్మతు చేపట్టి ప్రహరిని పూర్తి స్థాయిలో ఏర్పాటుచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రచార కర్తగా వెంకటేష్

గద్వాల అర్బన్: ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్‌ను ఢిల్లీ యూనివర్సిటీలో జరిగే డీయూ ఎస్‌యూ స్టూడెంట్ యూనియన్ ఎన్నికల ప్రచార కర్తగా నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు వరణ్ చౌదరి ప్రకటించినట్లు ఆయన ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్ఎస్‌యూఐ తరుపున అధ్యక్షుడిగా పోటీచేస్తే రోనాక్ ఖాత్రి, కార్యదర్శి లోకేష్ చౌదరి విజయం కోసం ఢిల్లీలో పలు యూనివర్సిటీలు, కళాశాలల్లో ప్రచారం చేయనున్నామని, ఈ మేరకు ఎన్ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షుడు వరణ్ చౌదరి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు.

కుంగిన మ్యాన్‌హోళ్లతో ప్రమాదం



గాంధీ చైక్‌లో కుంగిపోయిన మ్యాన్ హోల్

- అదుపుతప్పుతున్న వాహనాలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

అయిజ: మున్సిపాలిటీలో గత రెండు సంవత్సరాల క్రితం వివిధ కాలనీల్లో సీసీ రోడ్లపై మ్యాన్ హోల్స్ నిర్మించారు. అవి లోపలికి కుంగిపోవడంతో ప్రమాదాలకు కారణమవుతున్నాయి. మిషన్ భగీరథకు సంబంధించిన రూ. 2.5 కోట్ల నిధులతో గతేడాది సుమారు 3 కి.మీ. వరకు సీసీ రోడ్లు, మ్యాన్ హోల్స్ నిర్మించారు. అవి నాసిరకంగా నిర్మించడంతో మ్యాన్ హోల్స్‌పై ఏర్పాటు చేసిన ప్లేట్లు భూమిలోకి కుంగిపోయాయి.

కాలనీల్లో కుంగిన మ్యాన్ హోల్స్

పట్టణంలోని పశువుల ఆస్పత్రి నుంచి ఆర్ అండ్‌బీ గెస్ట్ హౌస్ వరకు రోడ్డుపై మ్యాన్ హోల్స్ ఏర్పాటు చేశారు. టీచర్స్ కాలనీలో మ్యాన్‌హోల్ భూమిలోకి కుంగింది. గాంధీచౌక్‌లో పాత పోలీస్ స్టేషన్ ముందు టీ రోడ్డు మలుపు వద్ద మ్యాన్ హోల్ కుంగింది. దాని వల్ల అక్కడ తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు సమస్యను పరిష్కరించాలని వాహన దారులు, ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకోవాలి



పట్టణంలో సీసీ రోడ్లపై నాసికరంగా నిర్మించిన సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని మ్యాన్ హోల్స్‌కు మరమ్మతు చేయించాలి.

- మహబూబ్ బాషా, అయిజ

రాత్రి సమయంలో కనిపించవు

కుంగిపోయిన మ్యాన్ హోల్స్ రాత్రి సమయంలో కనిపించడంలేదు. మ్యాన్ హోల్స్ చుట్టూ రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలి. ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

- దర్మెల్లి, అయిజ

త్వరలో చర్యలు చేపడుతాం

రెండేళ్ల క్రితం నిర్మించిన సీసీ రోడ్లపై అక్కడక్కడ మ్యాన్ హోల్స్ ఏర్పాటు చేశారు. కొన్ని చోట్ల భారీ వాహనాలు మ్యాన్ హోల్స్‌పై వెళ్లడంతో ప్లేట్లు భూమిలోకి కుంగిపోయాయి. కుంగిన మ్యాన్ హోల్స్ వద్ద ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటాం.

- లక్ష్మారెడ్డి, ఇన్‌చార్జి కమిషనర్

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమావేశమైన పూర్వ విద్యార్థులు

గద్వాల అర్బన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హైస్కూల్‌లో చదివిన 1979–80 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో సమావేశమైయ్యారు. 44ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులందరు ఒకచోట చేరి చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. ఈ మేరకు.. వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులు లక్ష్మీదేవి, నాగేశ్వరరావు, నర్సోజీ రావు, కృష్ణయ్యను శాలువాతో సన్మానించారు.



గట్టులో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

గట్టు: మండలంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ మేరకు.. పాఠశాలలో 2004–05 విద్యా సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులంతా ఒకచోట కలుసుకుని అలనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం తమవంతు సాయంగా రూ. 21వేల విలువ చేసే మైక్ సెట్‌ను పాఠశాలకు బహూకరించారు. తమ గురువులను కలిసి సత్కరించారు. పూర్వ ఉపాధ్యాయులు శేఖర్ రెడ్డి,భాస్కర్, కృష్ణయ్య, నర్సింహులు, నగేష్‌బాబు, చంద్రశేఖర్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

శతాబ్ది ఉత్సవాలు జయప్రదం చేయండి



వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

ధరూరు: విద్యార్థుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ.. అహర్నిషలు కృషి చేస్తున్న పీడీఎస్‌యూ అర్ధ శతాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు హలీం పాష కోరారు. ఆదివారం స్థానిక బీసీ బాలుర వసతిగృహంలో విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడారు.. అక్టోబర్ 24న హైదరాబాద్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో రాష్ట్రస్థాయిలో జరిగే 50వసంతాల స్వర్ణోత్సవ సభకు ప్రతి విద్యార్థి తరలి రావాలన్నారు. కోట్లాది మందిలో చలనాన్ని అందించి పోరుబాటలో నడిపించేలా చేసిన ఏకైక సంస్థ పీడీఎస్‌యూ అన్నారు. అనంతరం వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో ప్రకాష్, అనిల్, వినయ్, పరుషరాం, లక్షిత్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న హమాలీలు



బాధిత కుటుంబానికి నగదును అందిస్తున్న కార్మికులు

ఎర్రవల్లి: మండల కేంద్రానికి చెందిన ఉప్పరి విష్ణు ఇటీవలె గుండె పోటుతో అకాల మరణం చెందారు. ఈ మేరకు.. ఎర్రవల్లి కూడలికి చెందిన హమాలి కార్మికులు వారికి తోచిన సాయం చేయడంతో పాటుగా కూడలిలో ఉండే వివిధ షాపుల నుంచి సేకరించిన రూ.60 వేల నగదును ఆదివారం బాధిత కుటుంబానికి అందించి మానవత్వం చాటుకున్నారు. కార్మికులు ఆపదలో ఉన్న వారికి అండగా మేమున్నామంటూ భరోసాను ఇవ్వడంతో అట్టి హమాలి కార్మికులను పలువురు అభినందించారు.

డైవర్షన్ రోడ్డుపై ఇక్కట్లు



ప్రయాణించేందుకు ఇబ్బందులు పడుతున్న ప్రజలు

అయిజ: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోయిన డైవర్షన్ రోడ్డుపై మట్టివేసి వదిలేయడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. అయిజ – పులికల్ రోడ్డుపై చేపడుతున్న వంతెన కారణంగా కొన్నినెలల క్రితం వంతెన పక్కన అధికారులు డైవర్షన్ రోడ్డు నిర్మించారు. అదేనెల 25న అప్రోచ్ రోడ్డును పునఃనిర్మించారు. అనంతరం కురిసిన వర్షాలకు మళ్లీ అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోయింది. రాకపోకలను పునరుద్ధరించేందుకు అప్రోచ్ రోడ్డుకు కొంచం మట్టిని వేసి వదిలేశారు. దానివలన ఆయా గ్రామాల ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.10లక్షల విరాళం

ఆత్మకూర్: మండలంలోని మూలమల్ల గ్రామంలో శ్రీపాండురంగస్వామి ఆలయ పుననిర్మాణం కోసం గ్రామానికి చెందిన ఎన్నారై రఘునాథ్‌రెడ్డి రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఆదివారం గ్రామంలోని ఆలయంలో వేదపండితుడు శ్రీధర్ జ్యోషి ఆధ్వర్యంలో గ్రామస్తులు సమావేశమయ్యారు. ఆలయ నూతన నిర్మాణంపై చర్చించారు, సుమారు రూ.1.50 కోట్ల నిధులు సమకూర్చాలని, దాతలు ముందుకొచ్చి విరాళాలు అందించాలని కోరారు. ఆలయ అభివృద్ధికి పాటుపడుతామని, శ్రీపాండురంగస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు భక్తులందరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో చైర్మన్ యుగంధర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వినయ్‌కుమార్‌రెడ్డి, ఆనంద్‌గౌడ్, కోశాధికారి వేణుగోపాల్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు సత్యానారాయణరెడ్డి, నిర్వాహకులు, ప్రతాప్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, పద్మావెంకటేశ్వర్‌రెడ్డి, నారాయణ్ రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, భగవంతురెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జక్కన్న, బాల్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, భీమన్న, గజేంద్రరెడ్డి, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ చెక్కుల అందజేత



పాన్‌గల్: మండలంలోని కేతేపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆదివారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన అనుమగళ్ల ఎల్లమ్మకు రూ.21 వేలు, భూతగళ్ల శ్వేతకు రూ.13 వేల చెక్కులను కాంగ్రెస్ నాయకులు విష్ణు అందజేశారు. మంత్రి జూపల్లికి, చెక్కుల మంజూరుకు కృషి చేసిన మండల కాంగ్రెస్ నాయకులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూర్: మక్తల్ నియోజక వర్గంలోని మండలాల అభివృద్ధే ధ్యేయంగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముందుకెళ్తున్నారని కాంగ్రెస్‌పార్టీ నాయకులు మణివర్ధన్ రెడ్డి, కుర్ని రవికాంత్, అక్షర నాగేష్, రమేష్‌యాదవ్, రఫీక్, ఈర్లదిన్నె శ్రీను, బుచ్చన్న తెలిపారు. ఆదివారం ఆత్మకూర్‌లోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో వారు సమావేశమై మాట్లాడారు. పూర్వ వైభవం కోల్పోయిన ఆత్మకూర్‌ను దశల వారీగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో రోజురోజుకు అసహనం పెరుగుతుందన్నారు. సోమవారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, రాష్ట్ర గీత కార్మిక విభాగం చైర్మన్ కేషం నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో ఉదయం 11గంటలకు ఎంపీడీఓ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ ఉంటుందని తెలిపారు. బాలకిష్టాపూర్‌లో రూ.500లకు సిలిండర్ పంపిణీ చేస్తారన్నారు. సమావేశంలో నాయకులు వంశీ, గంగ, శంషీర్, అంజి, రవికుమార్‌రెడ్డి, జహంగీర్, నవీన్, సాయిచరణ్, వెంకటేష్, బన్నీ, కిరణ్, చేతన్, శ్రీహరి, గౌతం పార్థు ఉన్నారు.